17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
## ఎన్టీఆర్ - కృష్ణా
గురువారం 7 డిసెంబర్ 2023 | పేజీలు 8

### వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో..
# నేడు పాల్గొననున్న గవర్నర్

**ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు**



విజయవాడ, మేజర్ న్యూస్ : రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ఈ నెల 7వ తేదీ గురువారం ఉదయం 10.30 గంటలకు తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరగనున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలోఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు బుధవారం సాయంత్రం కళాక్షేత్రంలో 2

# అన్ని విధాల ఆదుకుంటాం

- తేమశాతంతో సంబంధం లేకుండా ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకోవాలి
- సబ్సిడీపై మినుము విత్తనాలు అందించాలి
- అధికారులను ఆదేశించిన మంత్రి కారుమూరి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మిచాంగ్ తుఫాన్ కారణంగా పంట నష్టపోయిన రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకుంటామని, అధైర్య పడ వద్దని రాష్ట్ర పౌర సరఫరాల, వినియోగదారుల శాఖ మంత్రి కారు మూరి వెంకట నాగేశ్వరరావు రైతులకు భరోసా నిచ్చారు. బుధవారం మంత్రి పామర్రు, గుడూరు, బందరు, పెడన, బంటుమిల్లి మండలాల్లో పర్యటించి దెబ్బతిన్న వరి పొలాలు, ధాన్యం రాశులు పరిశీలించి రైతులతో మాట్లాడి పంట నష్టం గురించి, రైతుల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. తొలుత మంత్రి పైడిముక్కల మండలం గోపవా నిపాలెం, పామర్రు మండలం కొండిపర్రు రైతులను, అనంతరం గూడూరు మండలం తరకటూరు రైతులను, బందరు మండలం సుల్తానగరం, అరిసెపల్లి రైతులను బంటుమిల్లి మండలం ఆర్తమూరు, బాసిన పాడు రైతులను మంత్రి కలుసుకుని వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆరబెట్టిన ధాన్యం రాశులు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మా ట్లాడుతూ మిచాంగ్ తుఫాన్ అకాల వర్షాలకు పంట దెబ్బతిన్న రైతాంగానికి అండగా ఉం టామన్నారు. ఎన్యుమరేషన్ బృందాలు ప్రతి గ్రామంలో పర్యటించి మిగతా 2లో



# నేడు సీఎం పర్యటన

- ఇంద్రకీలాద్రిపై పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి
- భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించిన సీపీ

2లో

## దివిసీమకు తుఫాన్ వల్ల
# తీవ్ర నష్టం



- నీట మునిగిన పంట పొలాలు
- దిక్కుతోచని స్థితిలో రైతులు
- జలమయమైన రహదారులు
- స్థంభించిన రాకపోకలు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మిచాంగ్ తుఫాను ప్రభావంతో దివిసీమ వ్యాప్తంగా రైతులు పంట నష్టంతో పాటు రహదారులు అన్నీ జల మయం కాగా తీవ్ర నష్టాన్ని దివిసీమ చవిచూసింది. 2

### జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు 2





# బాబా సాహెబ్ అంబేద్కర్‌కు ఘన నివాళ్ళు

భారత సంవిధాన ప్రదాత, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ - కృష్ణాజిల్లాలోని వాడవాడలా నివాళులర్పించారు.

వివరాలు లోపలి పేజీల్లో...

# అధైర్యపడొద్దు..

**నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకుంటాం**

- రైతులకు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు భరోసా
- వరి పొలాలను ప్రత్యక్షంగా పరిశీలించిన కలెక్టర్
- పంట నష్టం జరక్కుండా అధికారులు తీసుకుంటున్న చర్యలపై ఆరా
- పంట నష్టాల అంచనాల రూపకల్పనకు చర్యలు తీసుకోండి
- అధికారులకు కలెక్టర్ ఆదేశాలు



**విజయవాడ రూరల్, డిసెంబర్ 6, మేజర్ న్యూస్ :** మిచాంగ్ తుపాను నేపథ్యంలో కురిసిన వర్షాల వల్ల జరిగిన పంట నష్టాలను అంచనా వేసి, పంట నష్ట పోయిన ప్రతి రైతునూ ప్రభుత్వం ఆదుకుంటుందని అధైర్యపడాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు రైతులకు భరోసా కల్పించారు. భారీ వర్షాల వల్ల పంటలపై పడిన ప్రభావాన్ని ప్రత్య క్షంగా పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీ రావు బుధవారం విజయవాడ రూరల్ 2

(మొదటిపేజీ తరువాయి)

## వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో నేడు పాల్గొననున్న గవర్నర్

అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. కార్యక్రమానికి పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. కార్యక్రమ వేదిక, పారిశుద్ధ్యం, వైద్య శిబిరాలు, అగ్ని మాపక, తాగునీరు, పార్కింగ్ తదితర ఏర్పాట్లకు సంబంధించి అధికారులకు సూచనలిచ్చారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.

## అన్ని విధాల ఆదుకుంటాం

పంట నష్టం వివరాలు నమోదు చేసుకుని, అంచనాలు రూపొందించి, రైతులకు పంటల భీమా, ఇన్పుట్ సబ్సిడీ ప్రయోజనాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. తేమశాతంతో సంబంధం లేకుండా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు ఆన్ లైన్లో 1.37 లక్షల మెట్రిక్ టన్నులు, ఆఫ్ లైన్ లో 1.10 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, ఇప్పటివరకు రైతులకు రు.1070 కోట్ల రూపాయలు చెల్లింపులు చేసినట్లు తెలిపారు. ధాన్యం విక్రయించిన రైతులకు వేగంగా చెల్లింపులు చేస్తామని, రెండు, మూడు రోజులకోసారి రైతులకు చెల్లింపులు చేసేలా చర్యలు తీసుకుంటామని, రవాణా, హమాలీ చార్జీలు సత్వరమే చెల్లించుటకు చర్యలు తీసుకుంటామన్నారు. కౌలుదారి రైతులు సొసైటీల ద్వారా ధాన్యం విక్రయించాలని మంత్రి సూచించారు. అట్టి వారికి సొసైటీల ద్వారా చెల్లింపులు చేయడం జరుగుతుందన్నారు. అక్కడక్కడ మినుము పంట కూడా నీట మునిగి దెబ్బతిన్నదనీ ఆదుకోవాలని రైతులు మంత్రిని కోరగా, సబ్సిడీపై మినుము విత్తనాలు మళ్లీ రైతులకు అందించుటకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పర్యటనలో తరకటూరు వద్ద గూడూరు ఎంపీపీ సంఘ మధుసూదన్ రావు, జడ్పిటిసి వేముల సురేష్ రంగబాబు మంత్రిని కలిసి రైతుల సమస్యలు వివరించారు. ఉయ్యూరు ఆర్డిఓ, జిల్లా పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఇంచార్జ్ రాజు, డీఎస్ఓ పార్వతి, ఆయా మండలాల తాసిల్దార్లు రెవెన్యూ సిబ్బంది మంత్రి వెంట ఉన్నారు.

## రైతుల కష్టం పట్టించుకోరా : జనసేన



**నందిగామ, డిసెంబర్ 6, మేజర్ న్యూస్ :** రైతు కష్టం పట్టించుకునే నాధుడే లేడా అని జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి ప్రశ్నించారు. చింతలపాడు గ్రామంలో తడిసిన పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ప్రతి ఎకరాకు రైతుకు కనీసం ప్రభుత్వం యాభై వేలు పరిహారం అందివ్వాలి.గత రెండు మూడు రోజుల నుంచి కురిసిన నందిగామ నియోజకవర్గంలో చేతికొచ్చిన పంటలు నీట మునిగాయని రైతు కష్టం ప్రభుత్వానికి కనిపించదా అని ప్రశ్నించారు. మిర్చి కవులు రైతు ఎకరాకి సుమారు రెండు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టారని అకాల వర్షం కారణంగా పంట తడిసి తీవ్ర నష్టం వాటిల్లిందని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్ వడ్డెల్లి, నందిగామ 20 వ వార్డు సభ్యులు తాటి వెంకట కృష్ణ,తెప్పలి కోటేశ్వరరావు, తాళ్ళపల్లి నాగరాజు,వీరబాబు, వెంకట నరసమ్మ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివిసీమకు తుఫాన్ వల్ల తీవ్ర నష్టం





(మొదటిపేజీ తరువాయి)

నోటి కాడికి వచ్చిన పంట మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో వర్షార్పనం కాగా అందిన కాడికి అప్పులు తీసుకువచ్చి రైతులు పంటను పండించగా, చేతికి అందివచ్చిన పంట తీవ్ర నష్టాన్ని చవిచూడటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. గత మూడు రోజులుగా ఎడతెడపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సైతం సెలవులు ప్రకటించడంతో కుటుంబ సభ్యులు పూర్తి స్థాయిలో గృహాలకే పరిమితం కాగా, ప్రధాన రహదారులు సైతం జలమయం కావడంతో వాహనాల రాకపోకలతో పూర్తిగా రహదారులు అన్నీ ద్వంసం అయ్యాయి. ఈ రహదారులపై ద్విచక్ర వాహనదారులు, పాదచారులు గత రెండు రోజుల నుండి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోంటున్నారు. దివిసీమ వ్యాప్తంగా డ్రైయినేజీ, మురుగు డ్రైయిన్‌ల వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో పంట పోలాల్లోని మురుగు నీరు పోయేందుకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మురుగు కాలువలు పూర్తి స్థాయిలో ఆదునీకరించి ఉన్నట్లయితే బుధ, గురు వారాల్లో పూర్తి స్థాయిలో మురుగు పోయి కొంత వరకు పంటలను రైతులు కాపాడుకునే అవకాశం ఉండేది.

దీంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చింది. రైతులకు ప్రభుత్వం ఏ మేర సహాయం అందిస్తుందో కూడా తెలియని పరిస్థితి. ఏ రాజకీయ నాయకులు అయిన జై జవాన్...జై కిసాన్ అంటారే కానీ రైతులకు కానీ, జవాన్‌లకు కానీ ఉపయోగపడ్డ సూచనలు మాత్రం కనుచూపు మేరలో కనిపించడం లేదు. మిచాంగ్ తుఫాన్ నష్టం నుండి రైతులు ఏ విధంగా గట్టు ఎక్కుతారో కూడా తెలియని పరిస్థితిలో దివిసీమ రైతాంగం ఆవేదన చెందుతున్నారు.

# అధైర్యపడొద్దు.. నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకుంటాం

(మొదటిపేజీ తరువాయి)

మండలం, రాయనపాడు, పైడూరుపాడు గ్రామాల వరి పొలాలను సందర్శించారు. పంట నష్టం జరక్కుండా పొలాల నుంచి నీటిని బయటకు పంపించేందుకు అధికారులు చేసిన ఏర్పాట్లపై ఆరా తీశారు. అదే విధంగా రైతులతో మాట్లాడి ప్రభుత్వ పరంగా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని అధైర్య పడాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీ రావు మాట్లాడుతూ ప్రకృతి సహకరించక అకాల వర్షాలు వల్ల చేతికొచ్చిన పంట చేజారిపోవడం బాధాకరమన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట ముంపునకు గురవడం కలచివేస్తోందని.. ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు.

జిల్లాలో ఖరీఫ్‌లో 41,163 హెక్టార్న్‌లో వరి సాగు చేయగా.. ఇప్పటికే 10 వేలకు పైగా హెక్టార్లలో కోతలు జరిగాయని తెలిపారు. మిచాంగ్ తుపాను కారణంగా కురిసిన వర్షాల వల్ల ప్రాథమిక అంచనాల ప్రకారం 11,859 హెక్టార్లలో వరి, 169 హెక్టార్లలో శనగ, 26 హెక్టార్లలో పెసర, 46 హెక్టార్లలో కంది, 270 హెక్టార్లలో మొక్కజొన్న, 68 హెక్టార్లలో జొన్న, 28 హెక్టార్లలో మినప తదితర పంటలు ఒరగడం, ముంపునకు గురికావడం, పాక్షికంగా నీట మునగడం జరిగిందని వివరించారు. పంట నష్టం జరక్కుండా ఉండేందుకు పంట పొలాల నుంచి వరద నీటిని బయటకు పంపడంలో రైతులకు సాయపడాలని అధికారులను ఆదేశించామని.. అవసరమైన ఇంజన్లను, జేసీబీల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పంట పొలాల్లో కురిసిన వర్షంతో పాటు డ్రెయిన్లు పొంగిపొర్లుతుండటం వల్ల మరింతగా పరిసర పొలాల్లోకి నీరు చేరి వరిపంట పూర్తిగా ముంపునకు గురైందని రైతులు వివరించారు. వారం రోజుల వరకు నీరు బయటకు పోయే పరిస్థితి లేదని.. ఈ పరిస్థితుల్లో ముంపునకు గురైన పంట ఏమాత్రం పనికి రాకుండా పోతుందని



కనీసం 25 శాతం కూడా రైతు చేతికొచ్చే అవకాశం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ పంట పొలాల్లో నీరు బయటకు పోయే విధంగా ఎక్కడైతే డ్రెయిన్లలో తూటికాడ, గుర్రపుడెక్క వంటివి అడ్డు ఉన్నాయో ఆయా ప్రాంతాల్లో తక్షణమే జేసీబీల ద్వారా వాటిని తొలగించి నీరు పొలాల్లోంచి బయటకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను ఆదేశించామన్నారు. ఇప్పటికే రాయనపాడులో 2, పైడూరుపాడులో 2, జక్కంపూడి, గొల్లపూడిలో ఒక్కొక్కటి చొప్పున జేసీబీలను ఏర్పాటుచేసి అడ్డంకులు తొలగిస్తున్నట్లు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ-క్రాప్ బుకింగ్ డేటాలో నమోదైన సర్వే నంబర్ల ఆధారంగా పంట నష్టం వివరాలను సేకరించి.. తక్షణమే నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ క్షేత్రపరిశీలనలో జిల్లా వ్యవసాయ అధికారిణి ఎస్.నాగమణెమ్మ, ఏడీ బి. వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయాధికారి బి.రంగనాథబాబు, తహసీల్దార్ కె.లక్ష్మి, రైతులు కె.నాగేశ్వరావు, జీఎస్ రాంప్రసాదరావు, బోయనపల్లి రంగారావు, బోయనపల్లి రమేష్, కె.శివాజీ, బి.రాంబాబు, డి.రాకేష్, పి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు




మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : మిచాంగ్ తుఫాను వలన జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు రాష్ట్ర ముఖ్యమంత్రి కి తెలిపారు. బుధవారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి లోని వారి క్యాంపు కార్యాలయం నుండి తుఫాను వలన సంభవించిన నష్టాలు, తీసుకున్న సహాయక చర్యలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నిర్వహించి జిల్లాల వారీగా సమీక్షించారు. జిల్లా కలెక్టర్లందరూ సమర్థవంతంగా మిచాంగ్ తుఫానును ఎదుర్కున్నందులకు రాష్ట్ర ముఖ్యమంత్రి అందరిని అభినందించారు. ఈ సందర్భంగా నగరంలోని జిల్లా కలెక్టరేట్ వీసీ హాల్ నుండి పి. రాజాబాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాల మేరకు అన్ని రకాల జాగ్రత్త చర్యలు చేపట్టడంతో జిల్లాలో మిచాంగ్ తుఫాను వలన ఎటువంటి మానవ నష్టం గాని పశువుల నష్టం గాని జరగలేదని వివరించారు. జిల్లాలో తుఫాను సహాయక చర్యల కోసం రెండు కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే విడుదల చేయడంతో ఆ మొత్తాన్ని వెంటనే మండలాలకు పంపించి ఖర్చు చేసామని ఆర్థికంగా ఎటువంటి ఇబ్బంది కలగలేదని చెప్పారు. జిల్లాలో 88 ఇళ్లు పాక్షికంగాను, పూర్తిగాను దెబ్బతిన్నాయన్నారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లోని 831 కుటుంబాలను వారు నివసిస్తున్న ప్రాంతాలనుండి ఖాళీ చేయించి సురక్షితంగా ఉన్నటువంటి పునరావాస కేంద్రాలకు తరలించడం జరిగిందన్నారు. మరో 100 ఇళ్ళకు వర్షపు నీరు చుట్టుముట్టిందని వారి పట్ల ప్రత్యేక జాగ్రత్త వహించి ఆహారము సరఫరా చేశామన్నారు. విపరీతమైన గాలులు వీచినందువలన విద్యుత్ అంతరాయం కలిగిందని, మొత్తం 29 సబ్ స్టేషన్ల పరిధిలో 199 విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయని 25 ట్రాన్స్ఫార్మర్లు దెబ్బతిన్నాయన్నారు. 52 సంచార బృందాలను ఏర్పాటు చేసి ఎక్కడికక్కడ తక్షణమే దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను, పరికరాలను పునరుద్ధరించే ఏర్పాట్లు చేశామన్నారు. 68 గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోతే రాత్రింబవళ్లు శ్రమించి అన్నింటిలోనూ పునరుద్ధరించామన్నారు. కొన్ని గ్రామాలకు మంచినీరు అవసరం కావడంతో అక్కడికి ప్రత్యేకంగా ట్యాంకర్లు పంపించి త్రాగునీరు సరఫరా చేశామన్నారు. జిల్లాలో 36 ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ రహదారులు దెబ్బతిన్నాయని, వాటన్నిటినీ పునరుద్ధరిస్తున్నామని రేపటిలోగా ఎన్యుమరేషన్ చేసి అంచనాల నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామన్నారు. జిల్లాలో వరి ధాన్యం దెబ్బతినలేదని, కోత కోసిన 80% ధాన్యాన్ని మిల్లులకు పంపించామని, 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని భద్రంగా గోదాములలో ఉందన్నారు. జిల్లాలో




ప్రస్తుతం నిలిచి ఉన్న పంటల పైన తుఫాను ప్రభావం చెప్పుకోదగ్గ స్థాయిలో ఉందన్నారు. ప్రాథమిక అంచనాల ప్రకారం మొత్తం 80 వేల హెక్టార్లలో వరి, మినుము, పత్తి, వేరుశనగ వంటి పంటలకు నీళ్లలో మునిగి నష్టం వాటిల్లిందన్నారు. వ్యవసాయ అధికారులందరినీ ఆ ప్రాంతాలకు పంపించి పంట పొలాల్లోని నీటిని బయటికి తొలగించే ఏర్పాట్లు చేశామన్నారు. వరి ధాన్యం దెబ్బతినకుండా తేమశాతం పెరగకుండా సంయుక్త కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నామన్నారు. ధాన్యం సేకరణకు ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పారు. రెండు రోజుల్లో పంట నష్టం అంచనాల నివేదికను ప్రభుత్వానికి పంపుతామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పోలీసు అధికారి జాషువా, సంయుక్త కలెక్టర్ అపరాజిత సింగ్, డి ఆర్ ఓ పెద్దిరోజా, ఆర్డీవో ఎం వాణి, ధాన్యం సేకరణ ప్రత్యేక అధికారి నాగజ్యోతి,డిపిఓ నాగేశ్వరరావు నాయ క్, పశుసంవర్ధక అధికారి శ్రీనివాస నాయక్, ఉద్యాన అధికారి జ్యోతి, పశుసంవర్ధక అధికారి శ్రీనివాసరావు, రహదారులు భవనాల అధికారి శ్రీనివాస్, మార్కెటింగ్ అధికారి నిత్యానందం, మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# నష్టపోయిన పంటలకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలి



**గన్నవరం, డిసెంబర్ 6, మేజర్ న్యూస్ :** మిచింగ్ తుఫాన్ వల్ల నష్టపోయిన పంటలకు నష్టపరిహారం వెంటనే చెలించాలని జిల్లా రైతు సంఘం నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమెండ్ చేశారు. బుధవారం మిచౌయింగ్ తుఫాన్ వల్ల తడిసిన పంటలను జిల్లా రైతు సంఘం నాయకులు వెలగపూడి ఆజాద్, ముక్కమాల ఉమామహేశ్వరావు, శనగల సుబ్బారెడ్డి,కాట్రగడ్డ రామచంద్ర జోషి, గొంది శోభనాచాలపతిరావు, గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు, మండలంలో తడిసిన వరి, మొక్కజొన్న, ప్రతి, మిర్చి, పంటలను పరిశీలించారు. వరి పంట మిషంతో కోసిన వరి ధాన్యాన్ని అరపెట్టాం. వాన వాచి ధాన్యం తడిసి పోయిందని రైతు కన్నీరు మునిరు గా రోధిస్తున్నాడు.వరి 90 శాతం పనలు నీటిలో పది మొలకలు వస్తున్నాయి. వరి పడి పోయి నీళ్లలో తెలి అడుతున్నాయని నాయకులు అన్నారు. అలాగే మొక్కజొన్న తుఫాన్ వల్ల నెల మతానికి వాలి పోయింది చేతికి వచ్చిన పంట నష్టపోవటంవల్ల ఎకరాకు 60 వేలు నష్టం వస్తుందని రైతు వాపోతున్నారు.మిర్చి పంట నీళ్ల రావటం వల్ల పంట కుళ్లి పోతుందని ఎకరాకు 1లక్ష రూపాయలు నష్టం వస్తుందని కౌలు రైతు ఆవేదన వ్యక్తం చేశారు. మినుము పంటకుడా తడిసి పోయింది వరి పంట ఆర్ బి కె నిమ్ము శాతం 17శాతం మిల్లర్లకు ధాన్యం తొలితే మిల్లర్లు 22 శాతం ఉంది కొనుగోలు చెయ్యం ధాన్యం తీసుకొని వెళ్ళండి అని రైతులతో చెప్పితే ధాన్యాన్ని వెనుకకు తీసుకొని వెళ్లలేక తక్కువ ధరకే అమ్ముకొనివాలది వస్తుందని రైతు అంటున్నారు.ఆర్ బి కె ఇచ్చిన నిమ్ము శాతానికి మిల్లరులు కొనుగోలు చేయాలని రైతులు కోరుకుంటున్నారు. ఆర్ బి కె లో ధాన్యపు చంచు కట కూలి రైతులకు ఇచ్చి ధాన్యాన్ని ఆర్ బి కె కొనుగోలు చెయ్యాలని రైతులు ఖాతా లో డబ్బులు జమ చేయాలని రైతులు కోరుకుంటున్నారు.కొనుగోలు బాధ్యత ఆర్ బి కె తీసుకోవాలని రైతులు కోరుకుంటున్నారు. వరికి 45 వేలు ప్రతి కి 55వేలు మిర్చికి 1 లక్ష రూపాయలు,మొక్కజొన్నకు 40 వేలు మినుము కు 75 వేలు ఎకరాకు నష్టపరిహారం కౌలురైతు ల్లకు చెల్లించాలని రైతు సంఘం నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమెండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా గౌరఅధ్యక్షులు వెలగపూడి ఆజాద్, రైతు సంఘం నాయకులు ముక్కమాల ఉమామహేశ్వరవు, శనగల సుబ్బారెడ్డి, కాట్రగడ్డ రామచంద్ర జోషి, గొంది శోభనాచలపతిరావు, రైతులు పాల్గొన్నారు.

## తలశిల వారి వేడుకలో ఎమ్మెల్సీ అరుణ్ కుమార్



**నందిగామ, డిసెంబర్ 6, మేజర్ న్యూస్:** విజయవాడ నగరంలోని ఏ వన్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎమ్మెల్సీ తలశిల రఘు రామ్ కుమార్తె వివాహ వేడుకల్లో ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పాల్గొని నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి, శుభాభినందనలు తెలియజేశారు. ఈ వివాహ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పిన్నింటినీ పరామర్శించిన చైర్మన్ కటకం



**పెడన, మేజర్ న్యూస్ :** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పిన్నింటి మహేష్ తండ్రి పిన్నింటి సీతారామ స్వామి ఒక మంచి నాయకుడే కాక అనుభవము గల ఒక రాజకీయ వేత్త అటువంటి వ్యక్తి రోజు మన మధ్య లేకపోవడం చాలా దురదృష్టకరమని మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగకుమారి ప్రసాద్ అన్నారు. ఈ మేరకు మహేష్ స్వగృహానికి వెళ్లి సీతారామస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కటకం ఒక ప్రకటనలో మాట్లాడుతూ సీతారామస్వామి మాజీ బ్యాంక్ అధ్యక్షుడిగా, కాపు భాగానికి పెద్దగా ఎన్నో సమస్యలను తీర్చి ప్రజలకు అండగా ఉండేవారని అటువంటి నాయకుడు మనమధ్య లేకపోవటం దురదృష్టకరమని అన్నారు. మహేష్ కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో 18వ వార్డు ఇన్ చార్జ్ కోమట్ల అనిల్ కుమార్ కౌన్సిల్ సభ్యులు బాబూలాల్,పట్టణ వై.ఎస్.ఆర్. పార్టీ యువ నాయకులు కటకం నాగ కుమార్ తదితరులు ఉన్నారు.

## 53 మంది అయ్యప్ప భక్తులు ఇరుముళ్ళు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** గూడూరు మండలం మల్లవోలు గ్రామంలోని అయ్యప్ప దీక్ష చేపట్టిన అయ్యప్ప భక్తులు 53 మంది ఇరుముళ్ళు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భారీ ఎత్తున అన్న సమారాధాన జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు.

## తడిసిన పంట పొలాలను పరిశీలించిన సీపీఐ నాయకులు



**నందిగామ, డిసెంబర్ 6, మేజర్ న్యూస్ :** మిచంగా తుఫాను ప్రభావం వలన నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ డిమాండ్ చేశారు. బుధవారం నందిగామ మండల పరిధిలోని కమ్మవారిపాలెం ఎవరైనా,రామిరెడ్డిపల్లి గ్రామలలో వరి,మిరప పంటలను స్థానిక సిపిఐ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిచంగ తుఫాను ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా రైతులు తమ పంటలను కోల్పోవాల్సి వచ్చిందని వెంటనే సంబంధిత అధికారులను రంగంలోకి దింపి రాష్ట్ర ప్రభుత్వం నుండి రైతులకు రాష్ట్ర పరిహారం అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. తీవ్రంగా నష్టపోయిన వరి రైతులను చూస్తుంటే ఎంతో బాధ వస్తుందన్నారు. ఆరుగాలం శ్రమించి పంట చేతికి వచ్చే సమయంలో తుపాను ప్రభావంతో రైతు ఆవేదన అంతుపట్టలేనిదని పేర్కొన్నారు. నందిగామ నియోజకవర్గ పరిధిలోనే సుమారు 9 ఎకరాలలో వరి నేత మునిగిందని, 13వేల ఎకరాల ప్రత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారని,16 వేల ఎకరాలు మిర్చి రైతులు ఆవేదన చెందుతున్నారని అన్నారు. వెంటనే సంబంధిత అధికారులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు నష్టపరిహారం అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సిపిఐ చేస్తున్న రైతు పోరాట దీక్షలకు రైతుల నుండి మద్దతు రోజుకు పెరుగుతుందన్నారు. రామిరెడ్డిపల్లి గ్రామంలో మిర్చి తోటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి చుండూరు సుబ్బారావు,సహాయ కార్యదర్శి కట్టా చామంతి,జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా సమితి సభ్యులు సంగుల పేరయ్య,పట్టణ కార్యదర్శి వేముల వీరయ్య, మండల కార్యదర్శి మన్నెం హనుమంతరావు (అంజి), తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ పరిధిలో పంట నష్ట అంచనాలు



అవనిగడ్డ మేజర్ న్యూస్ : సచివాలయ పరిధిలోని పంట నష్ట అంచనాలను 4 వ సచివాలయ వ్యవసాయ సహాయకురాలు జీవిత వేశారు. గడిచిన 6 రోజులుగా మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో దివిసీమ వ్యాప్తంగా ఎడతెడపి లేకుండా కురిసిన వర్షాలకు రైతులు కష్ట పడి పండించిన పంట వర్షార్పణం కావడంతో రైతుల పరిస్థితి ములిగే నక్కపై తాటికాయ పడ్డ చందనంగా మారింది. ఈ తరుణంలో మిచౌంగ్ తుఫాన్ నష్ట అంచనాలను అధికారులు వెంటనే జిల్లా స్థాయి అధికారులకు నివేదికలు అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలు ఇవ్వడంతో మంగళవారంతో తుఫాను వాయుగుండం బాపట్ల వద్ద తీరం దాటడంతో బుధవారం జీవిత ప్రాధమిక అంచనా వేసేందుకు పొలం బాట పట్టారు. ఈ పొలం బాటలో జిల్లా రైతు విభాగ నాయకులు సింహాద్రి రాముడు, రైతులు, సింహాద్రి శివ, అన్నపరెడ్డి కృష్ణలతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## పిపిఎస్ మోటర్స్‌తో స్కానియా ఇండియా భాగస్వామ్యం



**విజయవాడ, మేజర్ న్యూస్ :** స్కానియా కమర్షియల్ వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్, పిపిఎస్ మోటర్స్‌తో తన ప్రత్యేక భాగస్వా మ్యాన్ని ప్రకటించడంతో పాటుగా భారతదేశంలోని స్కానియా మైనింగ్ టిప్పర్‌లకు ఏకైక ప్రతినిధిగా వారిని నియమించింది. ఈ భాగస్వామ్యం అమ్మకాలు, సేవా కార్యకలాపాలకు భారతదేశ వ్యాప్త కవరేజీని నిర్ధారిస్తుంది. స్కానియా ఇండియా ఎల్లప్పుడూ సాంకేతికత శక్తితో కూడిన పరిష్కారాలు, ఆవిష్కరణల ద్వారా నడిపించబడే స్థిరమైన రవాణా పరిష్కారాలను తీసుకురావటం పట్ల పూర్తి నమ్మకం కలిగి ఉంది. అధిక లభ్యత, పెరిగిన ఉత్పాదకత, మెరుగైన కస్టమర్ లాభదాయకతకు దారితీసే గని యొక్క క్లిష్టమైన పాయింట్‌లను గుర్తించడం, విశ్లేషించడం, నిరంతరం ఆప్టిమైజ్ చేయడం ద్వారా కంపెనీ తగిన పరిష్కారాలను అందిస్తుంది. ఈ కొత్త భాగస్వామ్యం భారతదేశంలో నెట్‌వర్క్ విస్తరణ, అధునాతన కస్టమర్ మద్దతు పట్ల స్కానియా యొక్క హామీకి నిదర్శనం.

## కోరుకొండ సైనిక పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** ఆల్ ఇండియా సైనిక స్కూల్ ప్రవేశ పరీక్ష 2024-2025 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆరవ, తొమ్మిదొవ తరగతులకు ఆంధ్రప్రదేశ్ లోని కోరుకొండ విజయనగరంలో గల సైనిక స్కూల్లో ప్రవేశం కోసం దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు ఒక ప్రకటన లో తెలిపారు. జనవరి 21, 2024 ఆదివారం నిర్వహించే ప్రవేశ ప్రరీక్షకు నిర్ణీత పరీక్ష ఫీజు గడువు ఈ నెల 16వ తేదీ సాయంత్రం వరకు ఉందన్నారు. ప్రవేశ పరీక్షకు హాజరు కాబోయే అభ్యర్థులు దరఖాస్తులను ఆన్ లైన్ ఫీజు చెల్లించి సమర్పించుకోవచ్చునని తెలిపారు. సాధారణ, జనరల్, డిపెన్స్ మాజీ సైనికులు, ఇతర వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థులకు రూ.650లు, షెడ్యూల్ కులాలు, తెగలకు చెందిన అభ్య ర్థులు రూ.500లు పరీక్ష ఫీజు ఆన్ లైన్ లో పేమెంటు గేట్ వే ద్వారా, డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా లేక ఇంటర్నెంట్ బ్యాంకింగ్ ద్వారా మాత్రమే చెల్లించాలని తెలిపారు. మీడియం, పరీక్ష సిలబస్, రిజేర్వేషన్, ఫిజు, పరీక్షా కేంద్రాలు తదితర వివరాల కోసం www.nta.ac.in/https://exams.nta.ac.in/aisseeలోను, పాఠశాల వెబ్సైటు www.sainikschoolkorukonda.org ద్వారా ఆన్లైన్ దరఖాస్తులను సమర్పించవలసి ఉంటుందని కలెక్టర్ ఢిల్లీరావు ఆ ప్రకటనలో తెలిపారు.

## సీఐపీఈటీలో ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణా, ఉపాధి

**కంచికచర్ల డిసెంబర్ 6 మేజర్ న్యూస్ :** సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పెట్రో కెమికల్స్ ఇంజనీరింగ్, టెక్నాలజీస్ విజయవాడ వారిచే నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ, ఉపాధి కార్యక్రమాన్ని అందిస్తున్నట్లు జాయింట్ డైరెక్టర్, హెడ్ డాక్టర్ సిహెచ్ శేఖర్ తెలిపారు. భారత ప్రభుత్వం వారు ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ నిరుద్యోగ యువతకు ఈ అవకాశం ఉంటుందన్నారు. భారత వెనకబడిన తరగతుల ఆర్థిక అభివృద్ధి సంస్థ వారి సౌజన్యంతో ఈ కార్య క్రమం నిర్వహించబడుతుందన్నారు. పదోతరగతి ఉత్తీర్ణత కలిగిన 18 ఏళ్లు నిండిన 35 సం.ల లోపు వయసు గల నిరుద్యోగ యువతకి పులిమర్స్ టెక్నాలజీలో మిషన్ ఆపరేటర్ అసిస్టెంట్ ప్లాస్టిక్స్ ప్రాసెసింగ్ కోర్సులలో మూడు నెలల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం వారికి సర్టిఫికెట్స్ అందజేసి అనంతపురం, హైదరాబాద్, బెంగుళూరు, హోసూర్, చెన్నై ప్రాంతాలలో ప్రముఖ ప్లాస్టిక్స్, అనుబంధ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. శిక్షణ కాలంలో ఉచిత భోజనం వసతి సదుపాయాలను ట్రైనింగ్ కిట్ యూనిఫామ్ సేఫ్టీ షూస్ ను సి ఐ పి ఈ టి సంస్థ అందిస్తుందన్నారు. అభ్యర్థులు తమ యొక్క విద్యార్హత, కులము, ఆదాయ ధ్రువ పత్రాలు ఆధార, రేషన్ కార్డు, నాలుగు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలను సి ఐ పి ఈ టి ప్రతినిధి సాకిరి రామకృష్ణ ఫోన్ నెంబర్ 9398535697 సంప్రదించి దరఖాస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసుకోవాల్సినదిగా శేఖర్ సూచించారు.

## బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారంటీ



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారంటీ ప్రచార కార్యక్రమంలో భాగంగా మాజీమంత్రి కొల్లు రవీంద్ర, మాజీపార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణ రావు బుధవారం ఉదయం కరగ్రహారం ఫరీద్ బాబా దర్గాలో పూజలు నిర్వహించారు. తదుపరి కరగ్రహారం క్యాంబిల్ పేట, చిన కరగ్రహరం, పల్లిపలం,నవీన్ మిట్టల్ కాలనీలో ప్రచారం, తుఫాన్ బాధితుల పరామర్శ చేస్తూ అన్ని గ్రామాలలో వేరుశనగ, వరి పంటలు పరిశీలించారు.

## ఏడాదిలోనే అత్యంత రుచికరమైన లిషియాస్ డిసెంబర్




**విజయవాడ మేజర్ న్యూస్ :** పండగ, సెలవుల ఉల్లాసం మనల్ని చుట్టుముట్టే నెల ఇది. నిజానికి, డిసెంబరు మరో నెల కాదు. ఇది ఒక అనుభూతి. కానీ ఈ ఏడాది ఇది భిన్నంగా ఉంది. ఇది కేవలం డిసెంబర్ మాత్రమే కాదు. ఇది లిషియస్ డిసెంబర్. ప్రతి రోజు ఉల్లాసంగా అక్కున చేర్చుకోవాలని, మాంసాహార వేడుకలలో మునిగి తేలాలని మిమ్మల్ని ఆహ్వానిస్తోంది. మరి వేడుక చేసుకునేందుకు వేచి ఉండడం ఎందుకు? ఈ డిసెంబర్‌ను ప్రారంభించేందుకు ఈ సీజన్‌లో లభించే స్పెషల్స్ నుంచి ట్రీట్‌ల వరకు ఆహ్లాదకరమైన ఆఫర్‌లు ఉన్నాయి. ఇంతకన్నా మెరుగైన ఆఫర్లు ఉండవని మీరు అనుకుంటున్న సమయంలోనే, ఈ ప్రతిపాదనను మరింత మెరుగ్గా చేసే రెడ్ హాట్ ఫెస్టివ్ డీల్స్ ఉన్నాయి. నెల రోజుల పాటు జరుపుకునే వేడుక, ఈ లిషియస్ డిసెంబర్ ప్రతిఒక్కరికీ ఏదో ఒకటి ఉంటుంది. ఇప్పుడు మీకు ఇష్టమైన వాటిని లిషియస్ యాప్ లేదా వెబ్‌సైట్‌లో ఆర్డర్ చేయండి.

## డ్రైయినేజీ మరమత్తులకు శ్రీకారం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డ, అశ్వరావుపాలెం గ్రామాల్లో డ్రైయినేజీ పనుల మరమత్తులకు శ్రీకారం చుట్టారు. గడిచిన 6 రోజులుగా కురిసిన వర్షాలకు అవనిగడ్డ, అశ్వరావుపాలెం గ్రామాల్లో రోడ్లు అన్నీ జలమయం అయ్యాయి. అవనిగడ్డ, అశ్వరావుపాలెం గ్రామాల్లో డ్రైయినేజీ పూర్తి స్థాయిలో సక్రమంగా లేకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడటంతో బుధవారం అవనిగడ్డలో ఇ.ఒ.పి.ఆర్.డి పి శైలజా కుమారి, పంచాయితీ కారదర్శి తోట శ్రీనివాసరావు ఆద్వర్యంలో బందలాయి చెరువులో డ్రైయినేజీ పనులను చేపట్టి మురుగు పోయే మార్గాన్ని ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని అశ్వరావుపాలెం సర్పంచ్ పంద్రాజు లంకమ్మ ప్రసాద్ ఆద్వర్యంలో గ్రామం లోని డ్రైయినేజీ వ్యవస్థను ఆదునీకరించేందుకు ప్రత్యేక జెసిపిని ఏర్పాటు చేసి పంచాయి సెక్రటరీ అవ్వమ్మ పనులను చేపట్టారు. పంచాయితీ ఉప సర్పంచ్ యక్కటి నాగరాజు, 1 వ వార్డు మెంబర్ రేపల్లె శివనాగరాజులు ఈ పనులను పర్యవేక్షించారు. డ్రైయినేజీలకు మరమత్తులు నిర్వహించడంతో తిష్ఠవేసిన మురుగు కదిలింది.

## నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని



**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** మిచౌంగ్ తుఫాను కారణంగా విస్తారంగా కురుస్తున్న వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలనిఉమ్మడి కృష్ణా జిల్లా మాజీ తెలుగు రైతు అధ్యక్షులు చిట్టినేని శివరామకృష్ణ తెలిపారు. బుధవారం చిట్నేని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో గత రెండు రోజుల నుండి విస్తారంగా కురుస్తున్న వర్షాల వల్ల నష్టపోయిన, నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన్నట్లు వివరిస్తూ,గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాల వల్ల జిల్లాలో ప్రత్తి, వరి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, గత ఆరు నెలలుగా పెట్టుబడి పెట్టి, పంట చేతికి వచ్చే సమయంలో తుఫాను వల్ల రైతులు పూర్తిగా నష్టపోయారని, ప్రభుత్వం వెంటనే జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసి, ఎన్యుమరేషన్ చేసి ప్రత్తి, వరి రైతులకు ఎకరానికి 25000వేల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇచ్చి, తడిసిన పంటను ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## నీటి మునిగిన అనమనపూడి ఎస్సీ కాలనీ

**నందివాడ, మేజర్ న్యూస్ :** తుఫాను ప్రభావంతో గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు నందివాడ మండలం, అనమనపూడి గ్రామం ఎస్సీ కాలనీ నీట మునిగింది. వివరాల్లోకి వెళితే అనుమనపూడి గ్రామం చుట్టుపక్కల ఉన్న చేపల చెరువు రైతులు చంద్రయ్య కాలవ ఎక్కడ అడుగంటి పోతుందోనని భయపడి చేపల చెరువులకు నిండుగా నీరు పెట్టుకున్నారు. ఇదే సమయంలో మిచౌంగ్ తుఫాను రావడంతో చేపల చెరువుల కట్టలు ఎక్కడ తెగిపోయి నష్టం వాటిల్లుదో నని భయపడి చేపల చెరువుల రైతులు అన్ని చెరువులకు ఒకేసారి నీటిని బయటకు తీయడంతో ఎస్సీ కాలనీ మునిగిపోయి చిన్నపిల్లలు ముసలి వాళ్ళతో తిండి తిప్పలు లేక నానా ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఎస్సీ కాలనీలోకి నీరు చేరి ఇప్పటికీ మూడు రోజులు గడుస్తున్న ఏ ఒక్క రాజకీయ నాయకుడు గానీ ప్రభుత్వ అధికారులు గానీ రాలేదని అనమన పూడి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి ఎస్సీ కాలనీ వాసులను ఆదుకోవాలని వేడు కుంటున్నారు.ఈ కార్యక్రమంలో గోట్రు ఏసు పాదం,ఫిలిం రాజు,తాడంకి ప్రేమచంద్రుడు, పొనుగుమాటి వసంతరావు, మోట్రూ ఏలియా,మోట్రు ఇస్కీ,తాడంకి లాజరు,పోలిమెట్ల ఇశ్రాయేలు, మొట్రు మోహన్రాజు, ఇంటి ఆశీర్వాదం పాల్గొన్నారు.

# ఐదేళ్లు ఇరిగేషన్ మంత్రిగా ఉండి బుడమేరుపై హై లెవల్ వంతెన నిర్మించలేదు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో 5 ఏళ్ళు ఎమ్మెల్యేగా, మరో ఐదేళ్లు జలవనరుల శాఖ మంత్రిగా ఉండి తన శాఖ పరిధిలో ఉన్న బుడమేరుపై హెచ్.ముత్యాలంపాడు వద్ద శిధిలావస్థకు చేరిన వంతెన స్థానంలో హై లెవల్ వంతెనకు నిధులు మంజూరు చేయకుండా, వంతెన నిర్మించకుండా, ఇప్పుడు వచ్చి ప్రతిపక్ష నేత విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు జి.కొండూరు మండలంలోని హవేలీ ముత్యాలంపాడు గ్రామంలో శిధిలావస్థకు చేరిన వంతెనకు ప్రత్యామ్నాయంగా నిర్మించిన తాత్కాలిక లో లెవెల్ కల్వర్టును ఆయన బుధవారం పరిశీలించారు. మిచాంగ్ తుఫాన్ కారణంగా బుడమేరులో వరద నీటి ఉధృతి ఒక్కసారిగా పెరిగి లోలెవల్ కల్వర్టు కొంతమేర ధ్వంసం కాగా, దాన్ని పరిశీలించి అక్కడి పరిస్థితిని స్వయంగా తిలకించారు.

ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూఇక్కడ గతంలో బ్రిటిష్ కాలం నాటి దశాబ్దాల కాలం నాటి వంతెన అకాల వర్షాలతో వరద ఉధృతికి కృంగిపోగా, దీనికి ప్రత్యామ్నాయంగా తాత్కాలిక కల్వర్టు నిర్మించామన్నారు. దీనికి కూడా యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు నిర్వహించి, అతిత్వరగా రాకపోకలు పునరుద్ధరిస్తామన్నారు. అప్పటివరకు తగు జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు సూచించారు హై లెవల్ వంతెన నిర్మాణానికి కృషి ఇక్కడ బుడమేరుపై హైలెవల్ వంతెన నిర్మాణానికి కూడా రూ.8.50 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపినట్లు వెల్లడించారు. నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అక్కడకు చేరిన మహిళలు, రైతులు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కి ఘనంగా స్వాగతం పలికి వారి అభిమానాన్ని చాటుకున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ ఫ్లాగ్ 10వ మహాసభలు విజయవంతం చేయండి



**విజయవాడ మేజర్ న్యూస్ :** యంయల్ పిఐ(రెడ్ ఫ్లాగ్) 10వ జాతీయ మహాసభలు ఈ నెల 14,15,16, 17 తేదీల్లో నాలుగు రోజుల పాటు విజయవాడలో జరుగుతాయని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరీదు ప్రసాద్ బాబు వివరించారు. సోమవారం గాంధీనగర్ లోని రెడ్ ఫ్లాగ్ రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రసాద్ బాబు మాట్లాడుతూ అంతర్జాతీయ, జాతీయ రాజకీయ, ఆర్థిక పరిణామాలపై చర్చలు సాగుతాయన్నారు. దేశంలోని బిజెపి మతోన్మాద, ఫాసిస్ట్ పోకడలపై చర్చించి, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించేందుకు వామపక్షాల పార్టీల ఐక్యసంఘటనకు చర్చలు నిర్వహిస్తామన్నారు. బిజెపి ఓటమే ధ్యేయంగా రానున్న ఎన్నికల్లో కృషి చేయటం, ఓడించటమే లక్ష్యం దిశగా రూపకల్పన చేస్తామన్నారు. దేశంలోని వివిధ రంగాలైనా వ్యవసాయం, పారిశ్రామిక, సేవరంగాల్లో ప్రైవేటీకరణ, లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా, వ్యవసాయం రంగంలో కార్పొరేట్ అనుకూల చట్టాలు తదితర అంశాలపై ప్రతినిధులు చర్చించి, తగు నిర్ణయాలు చేస్తామన్నారు. పార్టీ గత 9వ మహాసభ నుంచి 10వ మహాసభ వరకు నిర్వహించిన కార్యక్రమాలు సమీక్షలు, భవిష్యత్తు కర్తవ్యాలు, నూతన కేంద్ర కమిటీ ఎన్నిక ఉంటాయని ప్రసాద్ వివరించారు. మహాసభలు నగరంలోని తాడికొండ రాములు పాన్ షాప్ యజమానుల సంఘం కళ్యాణ మంటపం(కె.చాంద్ హాల్)లో జరుగుతాయన్నారు. దేశంలోని 12 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. సిపిఐ, సిపిఎం, యంయల్ పార్టీలకు చెందిన జాతీయ నాయకులు పాల్గొని సౌహార్ధ సందేశాలు ఇస్తారని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పోలవరంపై కృష్ణా, బడుగు జయరాం, కాగిత వెంకటేష్, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# పంటలు దెబ్బతిన్న రైతులను సకాలంలో ఆదుకోవాలి





**గన్నవరం, డిసెంబర్ 6, మేజర్ న్యూస్ :** గన్నవరం నియోజకవర్గం, బాపులపాడు మండలంలో ఆరుగొలను, కానుమోలు, పెరికేడు గ్రామాలలో మిచాంగ్ తుఫాను వల్ల తీవ్రంగా దెబ్బతిని నీళ్ళల్లో తేలియాడుతున్న వరిపనలను, వరదలో పడిపోయిన వరిపంటను టీడీపీ శ్రేణులు, రైతు నాయకులతో కలిసి ఈరోజు మధ్యాహ్నం పరిశీలించారు.ఆరుగొలను గ్రామంలో బస్తాలలో మొలకెత్తిన వరి ధాన్యాన్ని యార్లగడ్డకు చూపించి, రైతులను ఆదుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ కృష్ణా జిల్లాలో గత రెండు రోజులుగా 20 మిల్లీ మీటర్ల భారీ వర్షపాతం నమోదు కావడంతో గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు, విజయవాడ రురల్ మండలాల్లో ఈ ఖరీఫు సీజన్ లో రైతులు 62,600 ఎకరాల్లో వరి నాట్లు వేయగా దాదాపు 40,000 ఎకరాల్లో వరి పడిపోయి నీటిలో తేలియాడుతుందని, ఇదే కాకుండా నియోజకవర్గంలో 10,000 ఎకరాల్లో పనల మీద ఉన్న వరి పూర్తిగా నీటిలో మునిగి మొక్క కూడా వచ్చిందని ఈ తీవ్ర పరిస్థితిల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వంకు సంబంధించిన వ్యవసాయ అధికారులు వెంటనే రంగంలోకి దిగి దెబ్బతిన్న పంటలను యుద్ధ ప్రాతిపదికన ఎన్యుమరేషన్ చేయించి నష్టపోయిన వరిపంటకు రూ.30,000 నష్ట పరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే రంగు మారిన, తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని గత తెలుగుదేశం ప్రభుత్వంలో చేసినట్లుగా నిబంధనలను సడలించి మద్దతు ధరకు కొనుగోలు చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ కృష్ణా జిల్లాలో 3.50 లక్షల ఎకరాల్లో ఈ సీజన్లో రైతులు వరి సాగు చేసారని, ఈ మిచావుంగ్ తుఫాను వల్ల 1,69,000 ఎకరాల్లో వరిపంట నీట మునిగిందని, 1,67,000 ఎకరాల్లో వరిపంట నిలువు మీద దెబ్బతిందని, ఈ తీవ్ర పరిస్థితి దృష్ట్యా రెండవ పంటగా అపరాలు సాగుచేసేవారికి ఎకరాకు 20 కిలోల మినుములు, దాళ్వా వరి సాగుచేసే రైతులకు అవసరమైన వరి విత్తనాలు, ఎరువులు, రైతు భరోసా కేంద్రాల ద్వారా ఉచితంగా సరఫరా చెయ్యాలని, జిల్లాలో దెబ్బతిన్న మిర్చి, పత్తి తదితర వాణిజ్య పంటలకు ఎకరాకు 70,000 రూ. నష్టపరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ నాయకులు, మండల జనసేన అధ్యక్షులు వడ్డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఇదే పర్యటనలో బాపులపాడు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి వర్ధంతి సందర్భంగా నివాళులర్పించి అంపాపురం గ్రామంలోని కల్లాల్లో తడిసిన ధాన్యాన్ని యార్లగడ్డ పరిశీలించారు.

# నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి





**వత్సవాయి డిసెంబర్ 6 మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో పోలంపల్లి,వత్సవాయి గ్రామాలలో గత రెండు రోజుల నుండి విస్తారంగా కురుస్తున్న వర్షాల వల్ల నష్టపోయిన, నీట మునిగిన పంట పొలాలను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు హనుమంతరావు మాట్లాడుతూ పంట నష్ట పోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకొని తక్షణమే వారికి సహాయం అందిందాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అనంతరం కౌలు రైతుల సంఘం నాయకులు టి.రమేష్ మాట్లాడుతూ గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాల వల్ల మండలంలో ప్రత్తి ,మిర్చి, వరి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నారు. గత ఆరు నెలలుగా పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చే సమయంలో తుఫాను వల్ల రైతులు పూర్తిగా నష్టపోయారని అన్నారు.ప్రభుత్వం వెంటనే జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసి ఎన్యుమరేషన్ చేసి మిర్చి పంటకు రైతులకు ఎకరానికి లక్ష రూపాయల చొప్పున నష్టపరిహారం ఇచ్చి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతులు నాగరాజు, కొండయ్య, రైతు వంకాయలపాటి రమేష్ బూతుపల్లి కోటయ్య, కోటేశ్వరరావు, సిఐటియు నాయకులు బి.రాము తదితరులు పాల్గొన్నారు.

# 8 నుండి జరగబోయే సమ్మెను జయప్రదం చేయండి.



**వత్సవాయిడిసెంబర్ 6 మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరిగే సమ్మెలో భాగంగా గాంధీ బొమ్మ సెంటర్ లో అంగన్వాడీల సమస్యల పరిష్కరించాలని భారతరత్న డా. బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు.ఈ సందర్భం గా సిఐటియు మండల కార్యదర్శి బి. రాము మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ సమస్యలు పరిష్కరించకపోతే డిసెంబర్ 8 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్నామని అయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.అంగన్వాడీ వర్కర్స్ కు,హెల్పర్స్ కు అధిక భారం ఎక్కువగా ఉన్న జీతాలు మాత్రం అరకొరగా ఉండటం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నరన్నారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ ప్రాజెక్టు కార్యదర్శి టి.మధుకుమారి, ఆదిలక్ష్మి , ఉమ,సునీత, లత, సైదా, శకుంతల, అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 61వ హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** 61వ హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బుధవారం సి.ఎ.ఆర్., హెడ్ క్వార్టర్స్, కమాండ్ కంట్రోల్‌లో నిర్వహించిన హోంగార్డు ఆవిర్భావ దినోత్సవమును పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటాకి హోంగార్డ్ లు గౌరవ వందనం సమర్పించి, సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లడుతూ.... హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హోంగార్డు అందరికి శుభాకాంక్షలు తెలిపారు. మన దేశములో ప్రప్రధముగా 1946 సం.లో బొంబాయిలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం సమాజములో కొంత మందితో పోలీసు వారికి సహాయముగా డాక్టర్లు, ఉన్నత ఉద్యోగులు, స్వచ్ఛంద సేవా దృక్పదముతో ఈ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు, 1963 వ సంవత్సరం డిసెంబర్ 6 వ తేదిన మన రాష్ట్రంలో హోంగార్డ్స్ వ్యవస్థ ప్రారంభించబడినది. ఆనాటి నుండి ప్రజలకు విశేష సేవలు అందిస్తోంది. ఈ హోంగార్డ్స్ వ్యవస్థ మొట్టమొదటి కాలంలో తమ సేవలను ఉచితంగా అందించేవారు. కాలక్రమేణా వారికి గౌరవవేతనం ఇవ్వటం జరిగింది. హోంగార్డ్స్ తమకు అప్పగించిన బాధ్యతలనునీతి నిజాయితిలతో, చిత్తశుద్ధితో నిర్వర్తించి అందరికి మార్గదర్శకంగా నిలచినట్లు, హోంగార్డ్స్ తమ విధులును అంకితభావంతో అందించి ప్రజల యొక్క మన్నలను పొందుతునట్లు, భవిష్యత్తులో అంకిత భావంతో మంచి సేవాదృక్పదంతో ముందుకుసాగాలని పోలీసు శాఖకు వెన్నెముకవలె విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందిస్తున్నదని, రాష్ట్రంలో హోంగార్డులు పోలీసులతో సమానంగా అన్ని రకాల సేవలును ప్రజలకు అందిస్తున్నారని, వరదలు, కరోనా, వినాయక చవితి, దసరా, భవాని దీక్షలు, విఐపి వీవీఐపి వంటి బందోబస్తులలో ఎంతో క్రమ శిక్షణ తో విధులు నిర్వహించి ఎన్టీఆర్ జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చినారని అభినందించారు. హోంగార్డ్స్ అందరూ మంచి అలవాట్లు అలువరుచుకొని కుటుంబాన్ని బాగా చూసుకోవాలని తెలిపారు. అలాగే మీ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, చక్కగా విధులు నిర్వహించాలని సూచించారు.వీరు ఎల్ & ఓ ట్రాఫిక్, కమాండ్ కంట్రోల్, బి.డి. టిం, క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్, పోలీస్ బ్యాండ్, పాలీస్ హాస్పిటల్, మొదలగు వివిధ విభాగాలో పోలీసులుతో సమానంగా సేవలు అందిస్తున్నారని తెలిపారు. అనంతరం 2024 వ సంవత్సరంలో పదవీకాలం పూర్తి చేసుకుని పదవీవిరమణ చేస్తున్న హోంగార్డులకు శాలువా కప్పి సత్కరించారు. నగర పోలీస్ కమిషనర్ హోంగార్డులతో మాట్లాడి వారి సాధక భాదలను తెలుసుకుని వాటిపై కమాండెంట్‌కి ఆదేశాలిచ్చారు. అనంతరం హోంగార్డ్స్ తరుపున కమాండెట్, డి.ఎస్.పి. ఆర్.ఐ. కలిసి ముఖ్య అతిధి అయిన సీపీ కాంతి రాణా టాటాకి మెమెంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి పోలీస్ కమిషనర్లు విశాల్ గున్ని, అజిత వేజెండ్ల, ఉదయ రాణి, ఎం సత్తిబాబు, హోంగార్డ్స్ కమాండెట్ ప్రేమ్ జిత్, ఏ.డి.సి .పి.లు పి.వెంకటరత్నం, సి.హెచ్.లక్ష్మీపతి, ఇతర ఏ.సి.పి.లు, హోంగార్డ్స్ డిఎస్పి మోహన్ కుమార్, హోంగార్డ్స్ఆర్.ఐ. కృష్ణ, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐ.లు, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సోమయ్య, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## రైతాంగాన్ని ఆదుకుంటాం : ఎమ్మెల్యే అనిల్ కుమార్

**మొవ్వ మేజర్ న్యూస్:** మీచాంగ్ తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు వరి పంట నీట మునిగిన రైతాంగాన్ని ఆదుకుంటామని స్థానిక శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని అయ్యంకి గ్రామంలో నీటి మునిగిన పంట పొలాలను ఎమ్మెల్యే అనిల్ కుమార్, జాయింట్ కలెక్టర్ అపరాజిత సింగ్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు వరిపంటకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని అయితే రైతులు దిగులు పడవద్దని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేశారన్నారు. రైతు పండించిన ప్రతి వరి గింజ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కేంద్రం ద్వారా కొనుగోలు చేసి రైతాంగానికి మద్దతు ధర ఇస్తున్నామన్నారు. రైతాంగాన్ని ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా పంట నష్టపోయిన రైతాంగానికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అంచనాలు వేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్క రైతును ఆదుకునేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే అనిల్ కుమార్ అన్నారు. ఎమ్మెల్యే తో పాటు జడ్పిటిసి ఆర్ పార్వతి, తహసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఎంపీడీవో బి సుధా ప్రవీణ్ ఏవో. కే శివప్రసాద్ పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి దెబ్బతిన్న పంట పొలాలు పరిశీలన



**వత్సవాయి డిసెంబర్ 6 మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో కంభంపాడు, ఆళ్లూరుపాడు గ్రామాలలో గ్రామ తెదేపా నాయకులతో కలిసి తుఫాను వలన దెబ్బతిన్న పంట పొలాలను పొలాల్లోకి టిడిపి జాతీయ కోశాధి కారి శ్రీరాం రాజగోపాల్ వెళ్ళి పరిశీలించినారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. దేశంలో ఏ రాష్ట్రములో లేని అరాచకమైన పాలన ఈ జగన్ ప్రభుత్వం చేస్తుందని అన్నారు. పేరుకే రైతుభరోసా కేంద్రాలని రైతులకు మాత్రం ఎలాంటి ఉప యోగం లేదన్నారు. ప్రభుత్వం రైతులపై కపట ప్రేమ చూపిస్తుందన్నారు. తుపాన్‌కి ముందు ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోవడంలోఈ ప్రభుత్వం విఫలం అయిందన్నారు. అధికారులు పంట నష్టపోయిన రైతులు దగ్గరకు వెళ్ళి సమగ్ర విచారణ చేసి వారికి తక్షణమే సాయం అందించాలని కోరారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి కొఠారు సత్యనారాయణ ప్రసాద్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి,మాజీ సర్పంచ్ కొమ్మినేని శ్రీనివాసరావు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆవుల శ్రీనివాసరావు,ఉయ్యూరి అప్పారావు, చావా శాంతిబాబు,ఉయ్యూరి రామారావు,మల్లాది గోపి, చెన్న బాలకృష్ణ, మేకల రామచంద్రరావు, కాకాని బాలకృష్ణ, గొర్రె ముచ్చు శ్రీను, కంచర్ల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## కోటి దీపోత్సవానికి 10 వేల రూపాయల విరాళం



**విజయవాడ మేజర్ న్యూస్ :** స్థానిక భవానిపురంలోని శ్రీ దుర్గా భవాని దేవస్థానం ఆధ్వర్యంలో జరగనున్న కోటి దీపోత్సవం నకు జనసేన నగర అధికార ప్రతినిధి, ఐజా గ్రూప్ చైర్మన్ షేక్ గయాజుద్దీన్ (ఐజా) 10 వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. బుధవారం భవానిపురంలోని ఐజా కార్యాలయంలో శ్రీ దుర్గా భవాని దేవస్థానం కమిటీ సభ్యులు ఐజాను కలసి కోటి దీపోత్సవం కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ సం దర్భంగా ఆయన వారికి ఈ విరాళాన్ని అందజేశారు. అలాగే స్థానిక 41వ డివిజన్ కు చెందిన షేక్ సుల్తానా హుస్సేన్ దంపతుల కుమార్తె వివాహ నిమిత్తం వారికి రూ.5 వేల విరాళాన్ని ఐజా అందజేశారు. తొలుత భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమాన్ని గయాజు ద్దీన్ తన కార్యాలయంలో నిర్వహించి అంబేద్కర్ కు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో దేవాలయ కమిటీ సభ్యులు, టిడిపి నాయకులు, నసీమా, ఇస్మాయిల్ , సయ్యద్ అలీ, ముస్సు తదితరులు పాల్గొన్నారు.

# నివాసాలకు తరలిన తుఫాను బాధితులు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** తుఫాను బాధితులు నివాస గృహాలకు తరలి వెళ్ళారు. గత మూడు రోజులుగా లోతట్టు ప్రాంతాల ప్రజలను పునారావాస కేంద్రాలు ఏర్పాటు చేసి వారికి వసతి, భోజన సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వమే చేకూర్చింది. బంగాళాఖాతంలో ఏర్పాడ్డ వాయుగుండం మంగళవారం బాపట్ల సమీపంలో తీరం దాటింది. దీంతో వర్షాలు తగ్గుముఖం పడటంతో బుధవారం ఇంటి నుండి రైతులు, ప్రజలు బయటకి వచ్చి పంట పోలాలతో పాటు వారి వారి విధులను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ డిగ్రి కళాశాలలో పునారావాస కేంద్రాలు ఏర్పాటు చేయగా మంగళవారం పునరావాస కేంద్రంలోని బాధితులకు రెడ్ క్రాస్ ఆద్వర్యంలో సేవలను రెడ్ క్రాస్ సోసైటీ అవనిగడ్డ అధ్యక్షులు వంగర శేషగిరిరావు ఆద్వర్యంలో సేవలందించగా, బుధవారం ప్రభుత్వ డిగ్రి, జూనియర్ కళాశాల విద్యార్థులు వాలంటీర్లుగా వారి వారి సేవలను అందించారు. బాధితులను ఇంటికి పంపే సమయంలో ఒకొక్క కుటుంబానికి 2 వేల రూపాయల ఆర్థిక సహాయం ప్రభుత్వం ప్రకటించడంతో శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు ఆర్థిక సహాయాన్ని బాధితులకు అందచేశారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో యువనాయకుడు సింహాద్రి తనయుడు వికాస్, అవనిగడ్డ జడ్.పి.టి.సి చింతలపూడి లక్ష్మీనారాయణ, మండల వైస్ ప్రసిడెంట్ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, మాజీ సర్పంచ్ నలుకుర్తి ఫృద్వీరాజ్ లు తహశీల్దార్ ఎల్ శివరామకృష్ణ, ఎం.ఇ.ఒ 2 అన్నపరెడ్డి పిచ్చయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు గడిచిన 3 రోజులు వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేసి తుఫాను బాధితులకు వైద్య సేవలందించారు.

# అన్నదాతలను ఆదుకుంటాం, ఎవ్వరూ అధైర్య పడవద్దు

## ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మిచాంగ్ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని, రైతులు ఎవ్వరూ అధైర్యపడవద్దని మైలవరం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ స్పష్టం చేశారు. జి.కొండూరు మండలంలోని వెలగ లేరు, వెల్లటూరు గ్రామాల్లో తుఫాన్ కారణంగా దెబ్బతిన్న వరిపైరును ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ బుధవారం పరిశీలించారు. బాధిత రైతులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. చేతికి వచ్చిన దశలో వరిపైరు నోటికి అందకుండా పోవడం పట్ల ఆవేదన చెందారు. తుఫాన్ తీరం దాటిన తర్వాత విపరీతంగా వీచిన గాలుల కారణంగా వరిపనలు నేలవాలిపోయాయని పేర్కొన్నారు. నీట మునిగిన వరిని, అన్నదాతల కష్టాలను స్వయంగా చూసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు చలించిపోయారు. అప్పటికప్పుడు వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులతో మాట్లాడి, తక్షణమే నష్టపరిహారం అంచనాలను నివేదించాలన్నారు. పంట నష్టపరిహారంతో పాటు, తడిసిన ధాన్యం కొనుగోలుకు చర్యలు.ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ మిచాంగ్ తుఫాన్ వల్ల వరిపైరుకు ఎక్కువశాతం నష్టం కలిగిందన్నారు. ఇప్పటికే జరిగిన నష్టం గురించి ప్రాథమిక అంచనాలను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. సీఎం జగన్మోహన్ రెడ్డి రైతులను అన్నివిధాలా ఆదుకునేందుకు ఇప్పటికే తగు ఆదేశాలు ఇచ్చారని అన్నారు. బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామన్నారు.తడిసిన, రంగుమారిన ధాన్యం కొనుగోలుకు కూడా చర్యలు తీసుకుంటామని అన్నారు. వెలగలేరులో మామిడి, ఇతర గ్రామాల్లో మిరప, పత్తి కూడా దెబ్బతిందని వీటికి కూడా పారదర్శకంగా అంచనాలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించాలని ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతాంగాన్ని

# తక్షణమే ఆదుకోవాలి



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** మీచాంగ్ తుఫాన్ ప్రభావంతో పంటలు నీట మునిగి నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కరగ్రహారం, క్యాంబిల్ పేట, చిన్నకరగ్రహారం, పల్లిపాలెం, నవీన్ మిట్టల్ కాలనీ, మేకవాని పాలెం,తాళ్లపాలెం, మంగినపూడి, తుమ్మలచెరువు,పెద యాదర, చిన యాదర, భోగిరెడ్డిపల్లి, నెలకుర్రు చిన్నాపురం, గ్రామాలలో పంటలు నీట మునిగి నష్టపోయిన రైతాంగాన్ని కొల్లు రవీంద్ర పరామర్శించారు. తక్షణమే అధికారులు స్పందించి రైతాంగానికి ఇన్సూరెన్స్ కింద ఆదుకోవాలని కొల్లు రవీంద్ర కోరారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం నియోజకవర్గ రూరల్ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి తోట బుజ్జి



**నందిగామ, డిసెంబర్ 6, మేజర్ న్యూస్:** పంటలు చేతికి వచ్చే దశలో ఉన్నప్పుడు మిగ్ జామ్(మిచౌంగ్) భారీ తుఫాన్ వలన నష్టపోయిన రైతులను ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఆదుకోవాలని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి తోట నాగ మల్లేశ్వరరావు, (బుజ్జి) బుధవారం ముఖ్యమంత్రికి వినతి పత్రం ద్వారా తెలుపుతూ 1 యకరం వరి పంటకు 40 వేల రూపాయలు పత్తి పంటకు 50 వేల రూపాయలు మిర్చి పంటకు 1 లక్ష రూపాయలు మిగతా(ఆకుకూరలు కూరగాయలు) ఇంకా రకరకాల వాణిజ్య పంటలకు 2 లక్షల వరకు పంట లకు పెట్టుబడులు పెట్టి పంటలు చేతికి వచ్చే దశలో ఉన్నప్పుడు అకాలంగా భారీ తుఫాను రావటం వలన చేతికొచ్చిన పంటలు నేలపాలై రైతుల కుటుంబాలన్నీ ఆకలి మంటలతో అర్ధనాథాలను వెల్లగక్కుతున్నాయి. కావున తమరు రైతు కుటుంబాల యందు దయవుంచి మీరు ఎన్నికల అప్పుడు ఏదైతే రైతాంగాన్ని ఆదుకోవడం కోసం ప్రకృతి విపత్తుల నిధులను, వైయస్సార్ ఉచిత పంటల బీమా, ధరల స్తిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని చెప్పి ఉన్నారో ఆ యొక్క నిధులనుండి (రైతుల యొక్క తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని) మండలంలోని రైతుల యొక్క పంటల నష్టాన్ని అంచనా వేసి ఆ నిధుల ద్వారా ప్రతి ఎకరానికి ఎంత నష్టం జరిగిందో కనీసం అంతయినా ఇచ్చి అదుకో గలరని కోరుచున్నాము దయచేసి మీరు గతంలో లాగా పంట నష్టం చాలా తక్కువ అని నేను హెలికాప్టర్లో ఏరియల్ సర్వే చేశానని మోసపు మాటలు చెప్పకుండా, మీరిచ్చే సంక్షేమ పథకాలు నవరత్నాల పేరుతో రైతులకు పెట్టుబడి సాయం క్రింద రైతు భరోసా పేరుతో మీరు కేంద్ర ప్రభుత్వంతో కలిపి ఒక కుటుంబానికి 13500 ఇచ్చి అదే సరిపోతుందని మాయ మాటలతో రైతులను మోసం చేయవద్దని దయచేసి, మీరు క్షేత్రస్థాయిలో పరిశీలించి, పంట నష్టాన్ని అంచనా వేసి, మీకు ఉన్న ఈ చివరి అవకాశాన్ని అయినా సద్వినియోగం చేసుకుంటారని తెలిపారు.



## పునరావాస కేంద్రాలను పరిశీలించిన చైర్మన్ కటకం

**పెడన, మేజర్ న్యూస్ :** మిచాంగ్ తుఫాను ప్రభావంతో భారీగా కురిసిన వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాలలో వర్షపు నీరు వల్ల ముంపుకు గురైన పలు కుటుంబాలను పురాణవాసా కేంద్రాలలో వారికి వసతులు ఏర్పాటు చేసి వారి వసతులను అడిగి తెలుసుకున్నామని పురపాలక సంఘ చైర్మన్ కటకం నాగకుమారి ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు తమ కౌన్సిల్ సభ్యులతో కలిసి పునరావాస కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం కటకం మాట్లాడుతూ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ఆదేశాల మేరకు శ్రీ రామలక్ష్మి వివర్స్ కాలనీలో గల లోతట్టు ప్రాంత వాసులకు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో సుమారు 15 కుటుంబాలకు అన్ని రకాల వసతులు భోజనాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అంతేగాక వారికి కల్పించిన వసతుల గురించి స్వయంగా తెలుసుకోవడం జరిగింది అలాగే అక్కడ స్థానికంగా ఉన్న రైతులతో కూడా మాట్లాడి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో 18 వ వార్డు ఇంచార్జ్ కోమట్ల అనిల్ కుమార్, 21వ వార్డు కౌన్సిలర్ పిచ్చిక సతీష్ బాబు,20వ వార్డు కౌన్సిలర్ కొసనం కరుణ కుమారి, 23వ వార్డు కౌన్సిలర్ మెట్ల సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్ బి. మహేంద్ర, యువ నాయకులు నాగ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల్ని పూర్తిస్థాయిలో ఆదుకోవాలి

### నీట మునిగి పంటపొలాలను పరిశీలించి, నష్టంపై వివరాల సేకరణ





**గుడివాడ, మేజర్ న్యూస్ :** గుడివాడ నియోజక వర్గంలో వ్యవసాయానికి ఎంత నష్టం జరిగిందో లెక్కలు తేల్చి ప్రభుత్వం ప్రతీ రైతును పూర్తి స్థాయిలో ఆదుకోవాలని టీడీపీ ఇంఛార్జి వెనిగండ్ల రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మిచౌంగ్ తుఫాన్ కారణంగా నీట మునిగిన పంట పొలాలను ఆయన బుదవారం పరిశీలించారు. గుడివాడ రూరల్ మండలం తట్టివర్రు, రామన్నపూడి గ్రామాల్లో రాము పర్యటించారు. నీట మునిగిన వరి పొలాలు, పనలపై ఉన్న పైర్లను పరిశీలించారు. తుఫాను వర్షం తీరని నష్టాన్ని మిగిల్చిందని రైతులు వెనిగండ్ల రాము వద్ద తమ గోడును వెళ్లబోసు కున్నారు. తడిసిన, రంగు మారిన, మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వం కొను గోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం రామనపూడి రైతు భరోసా కేంద్రానికి రైతులతో కలిసి వెళ్ళారు. ధాన్యాన్ని ఏ ప్రాతిపదికన కొనుగోలు చేస్తున్నారో వివరాలు తెలుసుకున్నారు. అపరాల పంట కోసం వేసిన మినుము విత్తనాలు నీట మునిగి పోయాయన్నారు. స బ్సిడీపై విత్తనాలను అందజేయాలని డిమాండ్ చేశారు. తుఫానుతో జరిగిన నష్టాన్ని అంచనావేసి, రైతుల్ని పూర్తి స్థాయిలో ఆదుకోపోయినా, ఈ విష యంలో అలసత్వం ప్రదర్శించినా రైతులకు న్యాయం జరిగేవరకు పోరాటం చేస్తామని రాము హెచ్చరించారు. రాము వెంట టీడీపీ నాయకులు, రైతు నాయకులు పాల్గొన్నారు.

17వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999